## ఎంసీఎంసీ మీడియా సెంటర్ పరిశీలన



ఎంసీఎంసీ సెంటర్‌ను పరిశీలిస్తున్న పరిశీలకుడు సమీర్ మాధవ్ కుర్కోటి

మెదక్, మే 8 (నమస్తే తెలంగాణ): కలెక్టరేట్‌లోని జీ1లో ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ మీడియా సెంటర్‌ను సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కుర్కోటి బుధవారం పరిశీలించారు. జిల్లాలో చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల రికార్డింగ్ పని తీరును పరిశీలించారు. సి విజిల్‌లో వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారాలు, ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ పనితీరు, మీడియా లో వచ్చే వార్తలు, పెయిడ్ న్యూస్, పత్రికా ప్రకటనలు, ఎలక్ట్రానిక్ మీడియా రికార్డింగ్ పనితీరును అడిగి తెలుసుకున్నారు.

## అవినీతి చేస్తే రికవరీ తప్పనిసరి: ఏపీడీ



చేగుంట, మే 8: ఉపాధి హామీ పథకంలో అవినీతి జరిగినట్లు రుజువైతే వారినుంచి తప్పకుండా రికవరీ ఏపీడీ విరోజా అన్నారు. బుధవారం నార్సింగి ఎంపీ కార్యాలయంలో ఎంపీడీవో చెన్నరెడ్డి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేశారు. మండలంలోని తొమ్మిది గ్రామాల రికార్డులు తనిఖీ చేయగా, పనులకు సంబంధించి వివరాలు సరిగా లేని వాటికి రూ.38 వేల జరిమానాలు వేశారు. అందులో రూ. 37.256లు రికవరీ చేశారు. తనిఖీలో డీవీవో శ్రీహరి, అంబుడ్స్‌మెన్ ప్రభాకర్, హెచ్ఆర్ రాజేందర్‌రెడ్డి, ఎంపీడీవో చెన్నారెడ్డి, ఎస్ఆర్పీ జీవన్, డీఆర్పీ ఇన్‌చార్జి ఏపీవో రాజేశ్వర్, టీపీ స్వామి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య

మెదక్ అర్బన్, మే 8: పదో తరగతిలో మార్కులు తక్కువగా వచ్చాయని విద్యార్థి మణికంఠ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మెదక్ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫతేనగర్‌లో బుధవారం జరిగింది. పట్టణ సీఐ దిలీప్ తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తి మండలం శెట్టిపల్లి కలాన్‌కు చెందిన విజ్జుమర్రి భిక్షపతి ఉద్యోగ రీత్యా మెదక్‌లోని ఫతేనగర్‌లో నివసిస్తున్నాడు. అతడి పెద్ద కొడుకు మణికంఠ (15)కు పదో తరగతి ఫలితాల్లో 8.8 జీపీఏ వచ్చింది. మార్కులు తక్కువగా వచ్చాయని అప్పటి నుంచి మనస్తాపంతో ఉన్నాడు. తల్లిదండ్రులు ధైర్యం చెప్పినా బాధతో బుధవారం ఇంట్లో బెడ్‌షీట్‌తో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 17న పూజ సామగ్రి వేలం

శివ్వంపేట, మే 8: మండలంలోని చిన్నగొట్టిముక్లలో ఉన్న శ్రీసహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 17న పూజ సామగ్రి వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సార శ్రీనివాస్, ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రామాయంపేటలో ఉచిత యోగాశిక్షణ శిబిరం

రామాయంపేట, మే 8: పట్టణంలో ఉచితంగా యోగా శిక్షణా శిబిరాన్ని బుధవారం యోగా గురువు బొంతల సత్యనారాయణ ప్రారంభించారు. రామాయంపేట కళాశాల గ్రౌండ్‌లో రోజూ 5 నుంచి 7గంటల వరకు యోగా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత



రామాయంపేట, మే 8: మండలంలోని దామరచెర్వు గ్రామానికి చెందిన పోచమ్మల యాదమ్మ(39) బుధవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకుని మాజీ సర్పంచ్ పడాల శివప్రసాద్‌రావు బాధిత కుటుంబానికి రూ.10 వేలు అందించారు.

## యువకుడు అదృశ్యం

మనోహరాబాద్, మే 8: మండలంలోని కాళ్లకల్ గ్రామానికి చెందిన గోదాల రాజు అదృశ్యమైనట్లు ఎస్సై కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 7న ఉదయం నుంచి కనిపించకపోవడంతో బంధువుల ఇండ్లలో, చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో యువకుడి కుటుంబీకులు పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



గోదాల రాజు

# గులాబీ జోష్



నర్సాపూర్‌లో మాట్లాడుతున్న గులాబీ బాస్ కేసీఆర్



కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఆర్టీసీ బస్సుపై కూర్చొని కేసీఆర్ ప్రసంగం వింటున్న ప్రజలు



చౌరస్తా వద్ద భవనంపై ఉన్న హోర్డింగ్‌పైకి ఎక్కిన ప్రజలు

- వేలాది జనాలతో కిక్కిరిసిన నర్సాపూర్
- కార్యకర్తల కేరింతలు, మహిళల నృత్యాలు
- భారీ ర్యాలీతో కేసీఆర్‌కు ఘన స్వాగతం
- అశేష జనవాహిని మధ్య కేసీఆర్ రోడ్‌షో సక్సెస్
- కేసీఆర్ రాకతో గులాబీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం
- కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి


నర్సాపూర్/శివ్వంపేట, మే 8 : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బుధవారం నర్సాపూర్‌లో కేసీఆర్ నిర్వహించిన బస్సు యాత్ర బీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్ నింపింది. నియోజకవర్గంలోని 8 మండలాల నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కళాకారుల ఆటపాటలకు ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు ఉర్రూతలూగారు. వేలాదిసంఖ్యలో తరలిరావడంతో జనమయమైంది. నర్సాపూర్ పోలీసు యంత్రాంగం ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయలేకపోవడంతో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, వలంటీర్లు రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను కంట్రోల్ చేశారు. పట్టణంలోని కంజర్ల శంకర్‌యాదవ్ ఫంక్షన్‌హాల్ నుంచి బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్ స్వాగతం పలుకుతూ ర్యాలీ చేపట్టారు. నర్సాపూర్ చౌరస్తాకు కేసీఆర్ రాగానే ప్రజలు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఒక్కసారిగా భావోద్వేగంతో జై కేసీఆర్, జై బీఆర్‌ఎస్ అంటూ నినదించారు. ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారనడానికి ఈ రోడ్‌షో నిదర్శనమని నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ రోడ్‌షోను విజయవంతం చేసిన ప్రజలకు, బీఆర్‌ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. తూప్రాన్ నుంచి నర్సాపూర్ వైపు కేసీఆర్ వస్తుండగా శివ్వంపేట్ వద్ద ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు స్వాగతం పలకడంతో కొద్దిసేపు బస్సును ఆపి అభివాదం చేశారు. మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, ఎర్రొళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, లేబర్ వెల్ఫేర్ బోర్డ్ మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, సత్యంగౌడ్, గోపి, వీరేశం, వెంకట్‌రెడ్డి, హరికృష్ణ, పబ్బ మహేశ్ గుప్తా, నాయకులు సూరారం నర్సింహులు, చంద్రశేఖర్, వెంకట్, షేక్ హుస్సేన్, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో జరిగిన రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న కేసీఆర్



నర్సాపూర్‌లో నిర్వహించిన రోడ్ షోకు తరలివచ్చిన అశేష జనం



తూప్రాన్: పోతరాజుపల్లిలో ప్రచారం చేస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

## బీఆర్‌ఎస్ హయాంలోనే సంక్షేమ ఫలాలు

**- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**



చిన్నచింతకుంటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, మే 8: బీఆర్‌ఎస్ హయాంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందాయని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దచింతకుంట, చిన్నచింతకుంట గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే ప్రచారం చేశారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలు వివరించి, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ రావు, మాజీ సర్పంచ్‌లు శివకుమార్, సురేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



అల్లదుర్గం: రాంపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## నేడు నర్సాపూర్‌కు రాహుల్‌గాంధీ రాక



రాహుల్ సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి సురేఖ

నర్సాపూర్, మే 8: నర్సాపూర్‌కు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ గురువారం రానున్నారు. బుధవారం పట్టణంలోని వెల్దుర్తి వెళ్లే రోడ్డు మార్గంలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభా స్థలిని, హెలిప్యాడ్ దిగే ప్రాంతాన్ని రాష్ట్ర ఆటవీశాఖ, మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ, కేరళ ఎంపీ సురేశ్, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, నర్సాపూర్ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డిలతో కలిసి పరిశీలించారు. వారితో పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, నాయకులు సుదర్శన్‌గౌడ్, సూర్యం చౌహాన్ ఉదయ్, రషీద్, అజ్మత్ ఉన్నారు.

## రేపటి వరకు పోస్టల్ బ్యాలెట్ పొడిగింపు




కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు ఓటరు స్లిప్‌ను అందజేస్తున్న ఎన్నికల సిబ్బంది

- కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలి
- ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌రాజ్

మెదక్, మే 8 (నమస్తే తెలంగాణ): కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు బుధవారం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతిఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినియోగానికి అవకాశం ఉందని తెలిపారు. నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వారి లైవ్ ఫొటోలు, వీడియోలను సి విజిల్ యాప్‌లో తీసి పంపాలని కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదులపై వంద నిమిషాల్లో చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు, సెల్ నంబర్లను గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు. ఓటు ప్రాముఖ్యతను గుర్తించి అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కలెక్టరేట్‌లో మెదక్, హవేళీఘనపూర్ తహసీల్దార్ నారాయణ, బీఎల్‌వో స్వాతి, సూపర్‌వైజర్ సంతోష్ కలెక్టర్‌కు ఓటరు స్లిప్‌ను అందజేశారు.

## చట్టం ముందు అందరూ సమానులే: ఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ డాక్టర్ బాలస్వామి

మెదక్ అర్బన్, మే 8: ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాలా కీలకమైందని, వ్యతిరేక చర్యలకు పాల్పడితే పోలీస్ పరంగా కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ బాలస్వామి సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చట్టం ముందర అందరూ సమానమేనని ప్రత్యేక మినహాయింపులు ఎవరికీ ఉండవన్నారు. భారత ఎలక్షన్ కమిషన్‌తో జారీ చేయబడిన నియమాల ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది చేయాల్సిన, చేయకూడని పనుల గురించి తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రతి విషయంలో పోలీసులకు తెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డీఎస్పీ రాజేశ్, తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

## ధాన్యం రవాణా ఆలస్యం కావద్దు

**- జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



చేగుంట: వడియారంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న తూప్రాన్ ఆర్డీవో జయచంద్రరెడ్డి



లోడింగ్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ గియానిస్సా బేగం



చిలిపిచెడ్: కొల్చారంలో సత్యసాయి రైస్ మిల్‌ను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

చిలిపిచెడ్ (కొల్చారం), మే 8: ధాన్యం రవాణా ఆలస్యం కావద్దని, లారీల్లో వెంటవెంటనే పంపించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులకు ఆదేశించారు. బుధవారం కొల్చారంలోని సత్య సాయి రైస్‌మిల్, నర్సాపూర్ మండలం రెడ్డిపల్లిలోని వెంకటేశ్వర రైస్ మిల్, నర్సాపూర్ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం తరలింపు ఆలస్యమైతే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయన వెంట సివిల్ సప్లై డీఎం హరికృష్ణ, స్థానిక అధికారులు, సిబ్బంది ఉన్నారు.

### తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుంది

చేగుంట, మే 8: తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుందని రైతులు ఆధైర్యపడొద్దని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి వడియారం, బోనాల్, ఇబ్రహీంపూర్, కొండాపూర్, మక్కరాజిపేటతో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచిన ధాన్యం తడిసిపోయింది. ఈ ధాన్యాన్ని తూప్రాన్ ఆర్డీవో, చేగుంట తహసీల్దార్ గియానిస్సా బేగం బుధవారం పరిశీలించారు. తడిసిన ధాన్యం, రంగు మారిన ధాన్యం కూడా ప్రభుత్వం కొంటుందని రైతులతో తెలిపారు. వారితో ఆర్ఐ నర్సింగ్‌యాదవ్, ఐకేపీ, సొసైటీ సిబ్బంది తదితరులున్నారు.

## రాజీతో సమయం, డబ్బు ఆదా



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

మెదక్ అర్బన్, మే 8: జాతీయ లోక్ అదాలత్‌లో కేసులను రాజీ కుదుర్చుకుంటే సమయం, డబ్బు ఆదా అవుతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద అన్నారు. బుధవారం జిల్లా న్యాయస్థానాల సముదాయంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. మోటార్ వెహికల్ ఆక్సిడెంట్, ఇన్సురెన్స్, సివిల్, బ్యాంకు రికవరీ మొదలైన కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి దారి చూపిస్తుందన్నారు. జూన్ 8న కోర్టు ప్రాంగణంలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుభాష్ చంద్రగౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీపతిరావు, పోచయ్య పాల్గొన్నారు.



## రామాయంపేటలో భారీ వర్షం

రామాయంపేట, మే 8: పట్టణంలో పొద్దంతా భానుడి భగభగలతో జనం ఇబ్బందులు పడ్డారు. బుధవారం సాయంత్రం ఒక్కసారిగా గాలిదుమారంతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో సుమారు గంట పాటు ఏకధాటిగా వర్షం కురవడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. వాతావరణం చల్లబడింది.



రామాయంపేటలో గాలి దుమారంతో కూడిన భారీ వర్షం

**FORMAT C - 1**

(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of the Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **PARUPATI VENKATRAMA REDDY H.No. 27-10 RP/2 RAJAPUSHPA HOUSE TELLAPUR RAMACHANDRAPURAM MANDAL SANGAREDDY DISTRICT TELANGANA-502032**

Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent Candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ELECTIONS TO HOUSE OF PEOPLE (LOK SABHA)-2024**

*Name of Constituency : 06-MEDAK PARLIAMENTARY CONSTITUENCY

I, **PARUPATI VENKATRAMA REDDY (Name of Candidate),** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section (s) of Acts concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 01 | Not Applicable | Cr No. 112/2024, Dt:08-04-2024 PS-SIDDIPET III-TOWN | Pending Investigation | U/s. 188, 171-B r/w 171-E of IPC. It is alleged that without prior permission of Assistant Returning Officer a meeting was conducted with various Govt. employees and arranged meals to entice them on 07-04-2024 at Reddy Function Hall, Siddipet |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No | Name of Court & Date(s) of order (s) | Description of offence (s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 01 | Not Applicable | Not Applicable | Not Applicable |